వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 20 విశాఖపట్నం, 23 అక్టోబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అర్హులైన పేదలందరికీ ఇళ్లు: విడదల రజని



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని తెలిపారు. నవరత్నాలు పేదపేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద జిల్లాలో 73 లే ఔట్ల లో 1,42,784 ప్లాట్లను సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో 1,31,265 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించగా 1,19,680 మంది కి ఇప్పటికే పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని అధ్యక్షతన జరిగింది. సమావేశం లో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.సత్యనారాయణ, ఎం.ఎల్.సి లు రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, వంశి కృష్ణ యాదవ్, శాసన సభ్యులు రామకృష్ణ బాబు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజు, ముత్తం శెట్టి శ్రీనివాస రావు, వాసుపల్లి గణేష్, ఫి.వి.జి.ఆర్. నాయుడు , నగర మేయర్ హరి వెంకట కుమారి, వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జి.వి.ఎం.సి కి చెందిన అభివృద్ధి పనులు, టీడ్కో హౌసింగ్, గడప గడపకు మన ప్రభుత్వం, వి.ఎం.ఆర్.డి.ఏ అభివృద్ధి పనులు, జగనన్న లే ఔట్లు, ప్రాధాన్యతా భవనాల పురోగతి , విద్య, ఆరోగ్య శాఖలు, పేదలందరికీ ఇళ్ళు అంశాలను ఎజెండా గా సమావేశం లో చర్చించారు.

ఇళ్ల స్థలాల పై శాసన సభ్యులు రామకృష్ణ బాబు మాట్లాడుతూ గతం లో అర్హులుగా భావించి గృహాలు మంజూరు చేసినప్పటికీ వారి పేర్లు లబ్దిదారుల జాబితాల్లో లేవని, జాబితాను రీ వెరిఫై చేసి వారికె గృహాలను మంజూరు చేయాలనీ కోరారు. జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు స్పందిస్తూ డేటా ను రీ వెరిఫై చేసి జాబితాను పంపిస్తామని తెలిపారు. శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, అదీప్ రాజు మాట్లాడుతూ పెందుర్తి, గాజువాక విలీన గ్రామాల్లో స్వీపర్ల సంఖ్య సరిపడకపోవడం వలన పారిశుధ్యం అధ్వాన్నంగా తయారయ్యిందని అన్నారు. గత సంవత్సరం నుండి ఖాళీలు పూరించడం లేదని, గడప గడపకు వెళ్ళినపుడు ప్రజలు పారిశుధ్యం పై ప్రశ్నిస్తున్నారని తెలిపారు. వీధి లైట్లు వెలగడం లేదని, జి.వి.ఎం.సి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జి.వి.ఎం.సి కమీషనర్ రాజా బాబు మాట్లాడుతూ 480 స్వీపర్ పోస్ట్ లను పూరించడానికి ఫైల్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పై మంత్రి విడదల రజని స్పందిస్తూ వార్డ్ వారీగా ఉన్న దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని, చెత్త సేకరణ పట్ల నిర్లక్ష్యం సహించేది లేదని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని కమిషనర్ కు ఆదేశించారు. సమస్యల జాబితా ప్రతిని తనకు అందించాలని, ఇక్కడ పరిష్కారం కానివాటిని ముఖ్య మంత్రి గారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

వి.ఎమ్.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమని విజయ నిర్మల మాట్లాడుతూ అర్బన్ లో నున్న 98 వార్డులలో అర్బన్ హెల్త్ క్లినిక్ లను, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ కోరారు. మంత్రి స్పందిస్తూ ఎక్కడెక్కడ అవసరం ఉన్నదో గుర్తించి తీర్మాణం చేసి ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వం తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

ఎం.ఎల్.సి రవీంద్ర బాబు మాట్లాడుతూ కైలాస గిరి, హెల్త్ అరీనా నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, లైట్లు వెలగక అనేక మంది పాద చారులు ఇబ్బంది పడుతున్నారని దాని పై దృష్టి సారించాలని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని, కేబిలింగ్ వలన రహదారి దెబ్బ తిందని, త్వరలో వాకింగ్ ట్రాక్ కూడా మరమ్మతులు చేపడతామని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం క్రింద చేపడుతున్న పనుల పురోగతి వివరాలు తెలియడం లేదని శాసన సభ్యులు తెలిపారు. పనుల వివరాలను, వాటి పురోగతి పై సభ్యులందరికీ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. వైద్య సేవల గురించి స్పందిస్తూ అలసత్వానికి తావు లేకుండా ఆసుపత్రుల సేవలను చక్కదిద్దుతున్నామని, అనేక సంస్కరణలతో

(మిగతా 2లో)

## ఉద్యోగాల కల్పనపై కోవిడ్ ఎఫెక్ట్: ప్రధాని



భారత్ లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య నానాటికీ తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ లో ఉపాధి కల్పన తక్కువగా ఉండటానికి గల కారణాలను ఢిల్లీలో నిర్వహించిన రోజ్ గార్ మేళా (జాబ్ మేళా)లో ప్రధాని మోడీ వెల్లడించారు. అయినా కేంద్రం తన ప్రయత్నాలను తాను చేస్తోందన్నారు.

ఢిల్లీలో నిర్వహించిన జాబ్ మేళాలో 75 వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందించే కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగాల కల్పన విషయంలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని మోడీ పేర్కొన్నారు. కోవిడ్ ప్రభావం ఉపాధి కల్పనపై తీవ్రంగా పడిందని, అయినా కేంద్రం యువతనకు ఏదో విధంగా ఉపాధి కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోందని మోడీ తెలిపారు. అంతర్జాతీయంగా పరిస్థితులు దారుణంగా

(మిగతా 2లో)

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే




**విజయనగరం:** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఉపసభాపతి కొలగట్ల వీరభద్రస్వామి అన్నారు శనివారం రఘు ఇంజనీరింగ్ సంస్థలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2022 ,యువ సంవాద్ ఇండియా 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పారు. దేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలని చెప్పారు భారతదేశంలో అత్యధిక యువత కలిగిన దేశంగా ఉందని యువతను చక్కగా

(మిగతా 2లో)

## ఇంటింటికీ త్రాగునీరు అందిస్తాం: బొత్స



**విజయనగరం:** ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్ససత్యనారాయణ అన్నారు. బొబ్బిలిలో రూ.93.62 కోట్లతో నిర్మించనున్న త్రాగునీటి పథకానికి మంత్రి బొత్స శనివారం శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, బొబ్బిలి పుర ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న 25 ఏళ్లపాటు బొబ్బిలి పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చేవిధంగా ఈ పథకాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కొత్తగా నాలుగు రిజర్వాయర్లను నిర్మించనున్నట్లు తెలిపారు. సువర్ణముఖి నదివద్దనుంచి నీటిని సేకరించి, శుభ్రపరిచి కుళాయిల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. రహదారులను కూడా కొత్తగా వేస్తామని చెప్పారు. తమ ప్రభత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని పేర్కొన్నారు. ఒకవైపు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే, అభివృద్ధి కార్యమాలను కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే సంభంగి వెంకట చినప్పలనాయుడు

(మిగతా 2లో)

## పోర్ట్ కళావాణి ఆడిటోరియంలో రోజ్‌గార్ మేళా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోజ్‌గార్ మేళాను 10 లక్షల మంది సిబ్బందికి రిక్రూట్‌మెంట్ డ్రైవ్ శనివారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు.. వాల్టెయిర్ డివిజన్‌లోని విశాఖపట్నం సహా 25 స్థానాల్లో దేశవ్యాప్తంగా కొత్తగా చేరిన 75,000 మందికి నియామక పత్రాలు అందజేశారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్ దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వంలోని 38 మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్లలో జరిగింది మరియు విశాఖపట్నంలో 8 మంత్రిత్వ శాఖలు/విభాగాల్లోని 150 మంది అభ్యర్థులకు నియామకం అందించబడింది. విశాఖపట్నంలో, పోర్ట్ కళావాణి ఆడిటోరియంలో రోజ్గర్ మేళా జరిగింది, ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన ఆర్థిక శాఖ సహాయ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ విశాఖపట్నం ఎం.వి.వి.సత్యనారాయణ సమక్షంలో ఆయన అభ్యర్థికి నియామక పత్రాలను అందజేశారుబీ గౌరవ MLC PVN మాధవ్, సంజయ్ పంత్ చీఫ్ కమీషనర్ కస్టమ్స్ మరియు డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి.



గౌరవప్రదమైన ప్రధాన మంత్రి

(మిగతా 2లో)

## అగనంపూడి ప్రభుత్వ హాస్పిటల్ తీరు మారదా..?



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పైనున్న అధికారుల పర్యవేక్షణ లోపం అగనంపూడి ఏరియా ఆసుపత్రిలోని వైద్యులకు వరంగా చూస్తుంటే రోగులపాలిటీ శాపంగా మారుతుందని రోగులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి నాలుగు గంటలకు వెళ్ళిపోయే వైద్యులు కూడా కొంతమంది ఉన్నారని అంతకంటే ఆలస్యంగా వచ్చి అంతకంటే త్వరగా వెళ్లిపోయే వారి సంఖ్య కనిపిస్తూ ఉందని రోగులు గుసగుసలాడుతున్నారు. ఇక 24 గంటల సేవలు అనేది ఇక్కడ వట్టిమాటే. ఎంత జరుగుతున్న ఉన్నతాధికారులకు పట్టదు. ఏరియా ఆసుపత్రి వైద్య అధికారులను ప్రశ్నించాలంటే వారికి కూడా భయమో? మొహమాటమో?. ప్రవేశం నుంచి రోగులకు ఇక్కడ పాట్లు తప్పవు. ఓపి తీసుకోవాలంటే భారీగా ఉండే క్యూలో నిల్చవలసినదే. ఆ తర్వాత వైద్యాధికారి దగ్గర వేచి ఉండడం వైద్యాధికారి ఉన్నారో... లేదో. చూసుకోవడం ఆయన రమ్మన్న సమయంలో మళ్ళీ రావడం అంతా కష్టమే. నడవలేని రోగులు వస్తే స్ట్రక్చర్ లు కూడా తీసుకొని వెళ్లరు ఇక్కడ సిబ్బంది. ఇక చాలీచాలని బెడ్లు ఉన్న ఆసుపత్రి కి అదనపు గదులు నిర్మాణం నత్తనడకన సాగుతుంది. దీనిపై కూడా పర్యవేక్షణ ఏమీ లేదు. అందుకే పనులు వేగవంతం కావడం లేదని తెలుస్తుంది. మరుగుదొడ్ల పారిశుధ్యం కరువవుతుంది. మంచినీటికి కూడా రోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. ఇక మందులు ఏమైనా కావాలంటే వెనుక ఉన్న జెనరిక్ వెళ్లి తీసుకోండి అంటూ వైద్యులు ఉచిత సలహా ఇస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు విక్రయించే ఏకైక ఆసుపత్రి బహుశా అగనంపూడి ఏరియా ఆసుపత్రి నేమో. ఇక్కడ జెనిక్ మందుల షాపుని పెట్టి తక్కువ రేట్లకే మందులు ఇస్తున్నామని చెప్పి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యంతో పాటు మందులు ఉచితం అన్న సూత్రానికి ఇది దూరంగా ఉందని సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అమ్మడం ఏమిటి అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. అది కూడా మీకు వద్దనుకుంటే బయటకు వెళ్లి కొనుక్కోండి అని వైద్యాధికారులే చెబుతున్నారు. అగనంపూడి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి

(మిగతా 2లో)

INDIA GATE
BASMATI RICE
3F BAKERY SERVICES
Amul
The Taste of India

SREEDHARALA SUDHAKAR B.Tech. (Chem.)
98 48 18 60 03

Director : Agricultural Market Committee, Visakhapatnam
Secretary : Visakha Chamber of Commerce
Secretary : Dals & Edible Oils Dealers Association
Secretary : SBI Colony Residents Welfare Association
Member : A.P. Pranic Hellers Association
Trustee : Sri Bala Tripura Sundari Trust. Booradapeta
Senator : Jaycees International

SREEDHARALA JOGARAO & SONS
Wholesale Dealers | Pulses Sugar | Rice | Oils etc.
Phone: 0891- 2560345 / 2560003
26-1-86, BOWDARA ROAD, VISAKHAPATNAM-530 001 e-mail:sjrsons@gmail.com
9-2-17, PITHAPURAM COLONY, MADDILAPALEM,
VISAKHAPATNAM-530 003 Phone: 0891-2760003 / 9866386003 (Shashank)

# విశాఖ సమాచారమ్

ఆదివారం 23-10-2022


## శరీరం కర్మలు చేసే ఒక పరికరం

పునర్విత్తం పునర్మిత్రం
పునర్భార్య పునర్మహి
ఏతత్సర్వంపునర్లభ్యం
న శరీరం పునఃపునః

పోయిన ధనం మళ్లీ చేరుతుంది.
దూరమైన మిత్రుడులి మళ్లీ చేరువఅవుతాడు.
భార్య గతిస్తే మరొక భార్య లభిస్తుంది.
భూసంపదలి మళ్లీ ప్రాప్తిస్తుంది.
పోయినవన్నీ మళ్లీ తిరిగి రాబట్టుకోవచ్చు!
కాని మానవ శరీరం మాత్రం మళ్లీ మళ్లీ తిరిగి రాదు.
అందుకే శరీరం ఖలు ధర్మసాధనం అన్నారు.

కేవలం శరీరం ఉంటేనే ధార్మిక పనులు చేయవచ్చు.

శరీరం ఉంటేనే నాలుగు మంచి పనులు చేసే అవకాశం వస్తుంది.

శరీరం ఉంటేనే హిత వాక్యాలు చెప్పవచ్చు. ఏ పని చేయడానికైనా లిశరీరంలి కావాలి.

కనుక శరీరమును రక్షించుకోవాల్సింది మానవ జన్మ ఎత్తినవాళ్లే.

జంతువులకు శరీరం ఉంటుంది కాని వాటికి ఆలోచన ఉండదు.

పైగా కొద్దోగొప్పో ఆలోచన కలిగినా దాన్ని అమలు చేయడానికి లిశరీరంలి సహకరించదు.

బుద్ధి, ఆలోచన, మాట్లాడే శక్తి, కావలసి నది సంపాదించుకొనే జ్ఞానం తగిన అవయవ నిర్మాణంలిఉండేది ఒక్క మనుష్యులకే.

వాటిని అమలు చేసే నైపుణ్యమూ మనుష్యులకే ఉంటుంది. కనుక మన మందరం శరీరాన్ని కాపాడుకోవాలి.

అతిగా తిన్నా, అతిగా ఆలోచించినా, అతిగా సుఖించినా, అతిగా దుఃఖించినా, ఏదైనా అతిగా చేస్తే ఈ "శరీరం" కాస్తా పుటుక్కు మంటుంది.

ఇక శరీరం చేజారి పోయాక చేసేది ఏమీ ఉండదు.

కనుక ముందు శరీరమును జాగ్రత్తగా చూసుకోవాలి.

దీనికిలి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలను పాటించడమే "మహా ఔషధంగా" భావించాలి.

విస్తరాకు విస్తరి ఆకుని ఎంతో శుభ్రంగా ఉంచుకొని నీటితో కడిగి నమస్కారం చేసుకుని భోజనానికి కూర్చుంటారు.

బోజనము తినే వరకు ఆకుకు మట్టి అంటకుండా జాగ్రత్త వహిస్తాము,

తినిన మరుక్షణం ఆ విస్తరాకును మడిచి, దూరంగా లిమురికి పెంటపై పడేసి వస్తాము.లి తర్వాత ఆ ఎంగిలి ఆకును ముట్టుకోము కూడా.

మనిషి జీవితం కూడ అంతే 'ఊపిరి" పోగానే ఊరిబయట పారేసి వస్తారు.

విస్తరిఆకు పారేసినప్పుడు సంతోష పడుతుంది, ఎందుకంటే పాయే ముందు లిఒకరి ఆకలిని తీర్చటానికి తను ఉపయోగ పడినాను అన్న తృప్తి ఆకుకు ఉంటుంది.

విస్తరాకుకు ఉన్న ముందు ఆలోచన, తృప్తి భగవంతుడు మనుషులకు కూడా ఇవ్వాలని భగవంతుణ్ణీ ప్రార్థిస్తూ !

"""" సేవచేసే అవకాశము వచ్చినపుడు సేవ చేయండి"""" జార విడుచుకోకూడదు.

మళ్ళీ, ఇంకొకసారి, ఎప్పుడో చేయవచ్చు అనుకొని వాయిదా వేయకండి, ఆ అవకాశము మళ్లీ వస్తుందని అనుకుంటే, లికుండ ఎప్పుడైనా పగలవచ్చు అప్పుడు విస్తరికి ఉన్న తృప్తి కూడ మనకి ఉండదు. ఎంత సంపాదించి ఏమి లాభం ?

ఒక్క పైసా కూడా తీసుక పోగలమా?

మనచేత ప్రత్యక్షంగా, పరోక్షంగా ఓ 10 మందికి మంచి జరిగితే, మన మానవ జన్మసార్థకమయినట్లే.

## రైతుల పాదయాత్ర పై మంత్రులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అమరావతి పాదయాత్ర పై ఉత్తరాంధ్ర మంత్రులు నిరసనలు తెలియజేయాలని వైసిపి శ్రేణులకు మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ధర్మాన ప్రసాదరావు గర్జనలను చేయడం రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం షాపులు బంద్ చేయమని పిలుపునివ్వడం మంత్రుల నియంతృత ధోరణికి నిదర్శమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మంత్రులపై విరుచుకు పడ్డారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జగదీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి ధర్మాన ప్రసాదరావు మాజీ సైనికుల పేరుతో అక్రమంగా దోచుకున్న భూములను నివారించడంలో చేతకాలేని ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే విశాఖ ఉక్కు కర్మాగారంతోపాటు విభజన చట్టంలో ఉన్న రైల్వే జోన్ పోలవరం ఎడమ కాలువ నిర్మాణం మంజూరైన యూనివర్సిటీల కోసం సాధించడానికి ముందుకు తీసుకు వెళ్లలేని అసమర్ధ మంత్రులు జగన్ రెడ్డి ప్రాపకం కోసం తాడేపల్లి సూచనలతో ఉత్తరాంధ్రను అల్లకల్లోలం సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసిపి మంత్రులపై మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులను నవరత్నాలకు వాడుకున్న మీరు అభివృద్ధి గురించి మాట్లాడం సిగ్గుచేటు, గ్రామీణ ప్రాంతంలో రోడ్లు గుంతల పూడ్చలేని ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాల నాయుడు మరో పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి శాసనసభ్యులుగా ఏ పని చేయకుండా ఏటికొప్పాక ,తాండవ ,అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించకుండా తన పరిధిలో ఉన్న తుమ్మ పాల వివి రమణ షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టడం అమర్నాథ్ కి సిగ్గు అనిపించలేదా అని రైతులు కార్మికులు ఉద్యోగులు ప్రశ్నిస్తున్న విషయం అమర్నాథ్ కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు.అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరం రెవిన్యూ పరిధిలో ఉన్న విస్సన్నపేట వద్ద వందలాది ఎకరాలు చదును చేసి లేఅవుట్ వేసిన పెద్దలు కోసం దాని రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వ కొండలు వాగులు గడ్డ పోరంబోకులను ఆక్రమించుకున్నట్లు సాక్షాత్తు రెవిన్యూ అధికారులు గుర్తించిన మంత్రి అమర్నాథ్ కి కనపడకపోవడం ఆ భూములతో లాలూచీ వ్యవహారాలు ఉన్నాయి కాబట్టే నిమ్మకు నీరెత్తినట్లు అమర్నాథ్ వ్యవహరిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టి ఎన్ టీ యు సి ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధిసూరే సతీష్ బీసీ నాయకులు గుడాల సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

## సాయిభక్తుల ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బాబా అవతార దర్శన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. బాబా అవతార దర్శన దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంగతన్ రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. డైమండ్ పార్క్ నుంచి రైల్వే ఏరియా కమిటీ అక్కయ్యపాలెం సాయిసాదా ట్రాక్ వరకు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా సేవాదళ్ కార్యకర్తలు ప్రత్యేకంగా నామ సంకీర్తనతో ర్యాలీలో పాల్గొన్నారు. రైల్వే ఏరియా కమిటీ కన్వీనర్ పి.మోహనరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముగిసింది.

## వడ్లపూడిలో దోమల మందు పిచికారి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి లో దోమలు నివారణకు రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో చెట్టు బలిజ వీధి, గవర వీధి మరియు వార్డులో పలు ప్రాంతాల్లో ఫాగింగ్ నగరపాలక సంస్థ వారి తో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలియపరిచారు. స్థానికులు సమస్యల పట్ల తాము వీలైన త్వరలో పరిష్కార మార్గం చూపనున్నట్లు తెలియపరిచారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు , డివి అప్పారావు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,రమణమూర్తి , దానయ్య, ద్రోణాద్రి అప్పలనాయుడు, దుగ్గపు రాజేంద్ర,పోతల కృష్ణ,సుందరపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీలక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్ 76 వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృతంలో శనివారం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా హ్యూమన్ రైట్స్ కార్యదర్శి, కాపునాడు నంబర్ కోరుకొండ పద్మ విచ్చేసి వారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు.ముఖ్య అతిథి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా కోరారు .ఈ కార్యక్రమంలో పెంటకోటపైడి రాజు , పరంకుశం నరసింహా మూర్తి, సద్రని రాము,పల్లం నరసింహమూర్తి,స్వాతి, పద్మ, సావిత్రి, లక్ష్మి, నాగమణి, కవిత, స్వాతి, సొంతశ్,వరలక్ష్మి ,సాజన్ సింగ్,దశరథ్ సింగ్, అనార్కాళీ,మంగ, ఆనంద్ సింగ్ ,నాగర్జున, టి గోవిందు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర నేతలను కలిసిన సురేంద్ర



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ని రాష్ట్ర బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూలి అనకాపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు తదుపరి నారా లోకేష్ గారు మాట్లాడుతూ ఈ వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, దౌర్జన్యాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఉత్తరాంధ్ర ఆస్తులు కబ్జా చేయడానికి మూడు రాజధానుల అంశం తీసుకొస్తున్నారని ప్రతి నియోజకవర్గంలోని కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర నాయకులు వరకు కలిసిమెలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని తెలియజేస్తూ సురేంద్ర మొదటినుండి కూడా తెలుగుదేశం పార్టీకి ఎంతో సీనియర్ నాయకుడని అయ్యప్ప దీక్షలో కూడా చురుగ్గా పాల్గొంటున్నాడని అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెం నాయుడు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర గారు, ఎమ్మెల్సీ దువ్వార్పు రామారావు, టీడీ జనార్ధన్, హెచ్ఆర్డి చైర్మన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకై సూచన

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** భారత ఎన్నికల సంఘం శ్రీకాకుళం విజయనగరం- విశాఖపట్నం పట్టభద్రుల వారు నియోజకవర్గం డి-నోవో ఓటర్ల జాబితాల తయారీకి 1.11.2022ను అర్హత తేదీగా ప్రకటిస్తూ షెడ్యూల్ విడుదల చేసి యున్నారు. సదరు షెడ్యూల్ ప్రకారం అర్హులైన వారి నుండి పట్టభద్రుల నియోజకవర్గం నందు వారి పేర్లు నమోదు కొరకు తేది 01.10.2022 నాటి నుండి తేది 07.11.2022 నాటి వరకు ధరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించి యున్నారు.

పై అదేశాల ప్రకారం ఓటర్ల నమోదు అధికారి శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం మరియు జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం వారు తేదీ.01.10.2022న ఓటర్ల జాబితా తయారు కొరకు పబ్లిక్ నోటీసు Annexure-A జారీ చేసియున్నారు. సదరు ప్రకటన సాక్షి (తెలుగు) మరియు ది హిందూ (ఇంగ్లీష్) దిన పత్రికలలో తేది 01.10.2022 నాడు అర్హతలు మరియు ధరఖాస్తులు తీసుకొను అధికారుల జాబితా ప్రచురించబడి యున్నది.

నేటి వరకు శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం నందు గల 6 జిల్లాల లోను తేది 13,10.2022 నాటికి ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వారా. (1) శ్రీకాకుళం- 3231, (2) విజయనగరం - 4149, (3) పార్వతీపురం మన్యం - 735, (4) అల్లూరి సీతారామ రాజు - 923, (5) విశాఖపట్నం-7047, (6) అనకాపల్లి- 2660 వెరసి మొత్తం 18,745 సమర్పించబడియున్నవి.

కావున శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లాలలో సాధారణ నివాసులైన అర్హులైన వ్యక్తులు తమ పేర్లను నిర్దేశించిన ఫారమ్ 18లో సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటు తేది 07.11.2022 లో గా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం) లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లలో గల అందరు శాసనసభ నియోజకవర్గం ఓటరు నమోదు అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, జోనల్ కమిషనర్లు, తహసీల్దారు మరియు మండల పరిషత్ డవలప్మెంట్ అధికార్లు) వారి కార్యాలయాల్లో కాని www.ceoandhra.nic.in వెబ్సైట్ నందు ఆన్ లైన్ ద్వారా కానీ ఫారం-18 ధరఖాస్తులు సమర్పించ వలసినదిగా కోరడమైనది.

అర్హులైన వ్యక్తులందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మరియు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం యొక్క తప్పులు లేని ఎలక్టోరల్ రోల్ తయారీలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి అవసరమైన సహకారాన్ని అందించాలని అభ్యర్థించడమైనది.అని Dr. ఎ.మల్లికార్జున, ఐ.ఎ.ఎస్. జిల్లా కలెక్టర్, విశాఖపట్నం తెలిపారు.

## రాహుల్ గాంధీని కలిసిన శాంతకుమారి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వ్యాలీ న్యూస్ తేదీ 22.10.22 భారత్ జూడో యాత్రలో భాగంగా చివరి రోజు మంత్రాలయం నియోజకవర్గంలో నిన్న అనగా తేదీ 21.10.22న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి కి భారతదేశంలో అటవీ హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయటం లేదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో1 G.ONo.3 గిరిజన ప్రాంతం ఐదో షెడ్యూల్ భూభాగంలో గిరి యువతకు జీవనాడీలంటే జీ. ఓ రద్దు అయింది వైసిపి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు2 ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయటం లేదు 3 ఎన్ ఎస్ ఎఫ్ డి సి రుణాలు మంజూరు చేయడం లేదు 4 రాష్ట్రంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయట్లేదు 5 గిరిజన ప్రాంతంలో పర్యాటక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ప్రమోషన్ కల్పించడం లేదు సరైనవేతనం చెల్లించడం లేదు 6 గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము రద్దు చేశారు 7 గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హెల్త్ వాలంటీర్లు తొలగించారు8 పాఠశాలలో కళాశాలలో మరియు డిగ్రీ కాలేజీలలో సరైన సిబ్బందిని నియమించట్లేదు కొరతగా ఉంటుంది 9.1/70 చట్టం పటిష్టంగా అమలు చేయడం లేదుగిరిజన సమస్యలు గిరిజన హక్కులు చట్టాలు గురించి వివరించిన శ్రీమతి పాచిపెంట శాంత కుమారి దీనిపై రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించి గిరిజన సమస్యలు వింటూ గతంలో పాడేరు సబ్ కలెక్టర్ గా.గిరిజన ప్రాంతానికి పనిచేసిన మంచి అనుభవం ఉన్న రిటైర్డ్ఐ ఎస్ అధికారి శ్రీ కొప్పుల రాజు గారికి. ఈ సమస్యలపై మన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులతో పార్లమెంటులో ప్రస్తావించాలనిప్రత్యేక చర్య చూపి సమస్యలు పరిష్కరించే వరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు అవసరమైతే జీ. ఓ నెంబర్ 3 ను సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ ద్వారా రివిపిటిషన్ వేయించాలని రాహుల్ గాంధీ సలహా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ. రాష్ట్ర కమిటీ నాయకులు గిరిజనుల సమస్యపై అక్కడ చర్చించుకున్నారు ఇంత ఘోరంగా పరిపాలన రాష్ట్ర ప్రభుత్వం ఉంది వీటి మీద కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు ఆవేదన చెందినట్టు మీడియా మిత్రులకు పత్రిక వారికి పాచి పెంట శాంతకుమారి వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీ గిడుగు రుద్రరాజు మాజీ కేంద్ర మంత్రివర్యులు ఎం పల్లంరాజు ఏఐసీసీ నెంబర్ శ్రీవల్లి వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ రాష్ట్ర మాజీ పిసిసి అధ్యక్షులుఎన్ రఘువీరా రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కనుమూరి బాపు రాజు గారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎన్ తులసి రెడ్డి మస్తాన్ వల్లి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజీవ్ రతన్.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి వినయ్ కుమార్ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోజూ ఉదయం ఈ టిఫిన్ చేస్తే.. త్వరగా బరువు తగ్గుతారు..!



మన శరీరంలోని కండరాలు ఆరోగ్యంగా, బలంగా ఉండాలంటే ప్రొటీన్ అవసరం. ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారికి భారీ వర్కవుట్‌ల తర్వాత ప్రొటీన్ చాలా అవసరం, ఇది కండరాలను రిపేర్ చేయడానికి సహాయపడుతుంది. ప్రొటీన్.. చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యాన్ని ప్రొత్సహిస్తుంది. ఎముకలు, కండరాలను, కీళ్లను బలోపేతం చేయడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే, శరీరానికి సరిపడా ప్రొటీన్లు తీసుకోవడం చాలా ముఖ్యం. ఒక వ్యక్తి ఎన్ని కిలోల బరువుంటారో అన్ని గ్రాముల ప్రొటీన్లు శరీరానికి అవసరమవుతాయి. మన డైట్, సప్లిమెంట్ల ద్వారా శరీరానికి ప్రొటిన్ అందించవచ్చు. మన బ్రెక్ ఫాస్‌లో అధిక ప్రొటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా పనిచేస్తారని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునేవారికీ.. ప్రొటీన్ బ్రెక్ ఫాస్ సహాయపడుతుందని అంటున్నారు. ప్రొటీన్ రిచ్ బ్రెక్ ఫాస్ట్ తీసుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారని అంటున్నారు.

మన బ్రెక్ ఫాస్ట్‌లో ఇడ్లీ, పూరీ, దోశకు బదులుగా ప్రొటీన్ రిచ్ ఆహారం తీసుకుంటే.. ఆరోగ్యానికి మంచిదని పోషకాహార నిపుణురాలు, డైటీషియన్, ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్ శిఖాఅగర్వాల్ శర్మ అన్నారు. ప్రొటిన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. మీ శరీరం ఆరోగ్యంగా, దృఢంగా మారుతుందని అన్నారు.

**మొలకల చాట్..** బిజీ లైఫ్‌స్టైల్ కారణంగా, టిఫిన్ రెడీ చేసుకోవడానికీ చాలా మందికి ఖాళీ దొరకడం లేదు. మీరు ఈ లిస్ట్‌లో ఉంటే.. ఈ ఈజీ, హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ మీ కోసమే. రాజ్మా, పెసరలు, శనగల మొలకలు కలిపి మొలకల చాట్ రెడీ చేసుకోవచ్చు. మొలకలు రెడీ చేసుకుంటే.. ఈ చాట్ ఐదు నిమిషాలలో రెడీ అవుతుంది. దీని టేస్ట్ పెంచడానికి ఉల్లిపాయలు, టమాటాలు, పచ్చిమిర్చి, అల్లం వేసుకోండి. మీకు హెల్తీ, టేస్టీ బ్రెక్ ఫాస్ట్ రెడీ అవుతుంది.

**లైట్లీ ఫ్రైడ్ ఎగ్..** ఉడకబెట్టిన గుడ్లు ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలుసు. కానీ, చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడరు.లైట్లీ ఫ్రైడ్ ఎగ్‌లోనూ ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని తయార్ను చేయడమూ చాలా ఈజీ. దీన్ని రెడీ చేయడానికి నల్ల మిరియాలు, పాలు, గుడ్లు, వెన్న కావాలి. దీనికి పోషకాలు ఇంకా జోడించడానికి.. కూరగాయలు కూడా యాడ్ చేయవచ్చు.

**బేసెన్ చీలా..** బేసన్ చీలాను ఉత్తర భారతదేశంలో ఎక్కువగా చేసుకుంటూ ఉంటారు. దీన్ని సింపుల్‌గా శనగపిండి దోశ అని కూడా అనొచ్చు. దీన్ని రెడీ చేయడానికి శనగపిండి, సగ్గుబియ్యం, చిజ్‌తో తయారు చేస్తారు. ఇది ప్రొటీన్ స్టోర్ హౌస్ అనొచ్చు. బేసెన్ చీలాను పెరుగు, ఊరగాయతో తీసుకోవచ్చు. మీ డైట్‌లో బేసెన్ చీలా తీసుకుంటే.. శరీరానికి ప్రొటిన్ అందుతుంది.

**పెసరపప్పు కిచిడీ..** పెసరపప్పు కిచిడీని చాలా ఈజీగా తయారు చేయవచ్చు. పెసరపప్పు, బియ్యం, ఎన్నో రకాల కూరగాయలు వేసి ఈ కిచిడీని తయారు చేస్తారు. పెసరపప్పు కిచిడీలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల మూంగ్‌లో 22 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది.

**పన్నీర్ బుర్జీ..** మీ బ్రెక్‌ఫాస్ట్‌లో ప్రొటిన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలంటే.. పన్నీర్ బుర్జీ బెస్ట్ ఆప్షన్. ఇది టేస్ట్‌లోనూ నెక్సట్ లెవల్ ఉంటుంది, పిల్లలు కూడా దీన్ని ఎంతగానో ఇష్టపడతారు. పన్నీర్ బుర్జీని బ్రెడ్, రోటీ తీసుకుంటే మంచిది. పన్నీర్‌లో కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది ఎమకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# బాధలో ఉన్నప్పుడు ఎక్కువగా తినాలనిపిస్తుందా.. జాగ్రత్త..



ఓవర్ ఈటింగ్ సమస్య ఉంటే కష్టమైన సమయాన్ని కూడా గడిపేందుకు ఆహారంతో రిప్లేస్ చేస్తారు. కానీ, ఈ రివార్డ్ సిస్టమ్ త్వరగా హ్యాబిలా మారుతుంది. ఎమోషనల్ ఫుడ్ సాధారణంగా ఆనందం కంటే, బాధ వంటి ఫీలింగ్స్‌తో సంబంధించినది. ఎవరైనా ఆహారంతో భావోద్వేగాలను నిరంతరం అనుబంధించడం ప్రారంభించిన తర్వాత, వారు ఆహారాన్ని బట్టి ప్రారంభిస్తారు. వారు ఆహారాన్ని కోపింగ్ మెకానిజమ్‌గా ఉపయోగించడం ప్రారంభిస్తారు. కాబట్టి ఏదైనా భావోద్వేగాలు, ముఖ్యంగ ఆందోళన, భయం, నిరావ, విచారం వంటివి ఎక్కువగా తినేలా చేస్తుంది.

ప్రజలు ఎక్కువగా ఆలోచించే సమస్య నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనలేకపోయిన సందర్భాలు ఉంటాయి. వారికి అవసరమైన రిలీఫ్ కోసం ఫుడ్ వైపు చూస్తారు. కొన్ని రోజుల తర్వాత ఫుడ్‌పైనే ఆధారపడతారు. వారికి ఎప్పుడు ఆపాలో తెలియదు. వారి సమస్యల నుంచి తినడం కొద్దిగా ఓదార్పునిస్తుంది. కానీ, రోజులు మారే కొద్దీ ఇంకా ఎక్కువగా ఫుడ్ తీసుకోవాలనుకుంటారు. ఆల్కహాల్ తీసుకునేవారిలానే ఫుడ్‌పైనే ఆధారపడడం చాలా ఈజీ. ఇది చాలా ఈజీగా అందుబాటులో ఉంటుంది. ఇది ఓ పెద్ద సమస్యగా మారేవరకూ, వారు ఫుడ్‌తో కలిగే రిలేషన్‌ని తక్కువగా గుర్తిస్తారు.

**ఫుడ్‌పై ఆధారపడడానికి కారణం ఏంటి?**

మిగతా వాటిలానే తినే సమస్యల మాదిరిగానే, అతిగా తినే సమస్య మీ జన్యువులు, మీ ఆలోచనలు, భావాలకు, ముఖ్యంగా మీ బరువు, శరీరాకృతి అలాగే సాంస్కృతిక, సామాజిక సమస్యలు, పర్యావరణానికి సంబంధించిన కారకాల నుంచి వస్తుంది. ఎక్కువగా తినే సమస్య కూడా నిరాశ, ఆందోళనతో ముడిపడి ఉంది.

కొంతమందికి ఆహారం మానేయడం, తగినంత ఆహారం తీసుకోకపోవడం లేదా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం వంటి అనారోగ్యకరమైన మార్గాల్లో డైటింగ్ చేయడం వల్ల అతిగా తినడానికి కారణం కావొచ్చు.

**ఇతర కారణాలు..**

అలెక్సితిమాయా అంటే భావోద్వేగాలను గ్రహించే ప్రాసెస్ చేసే, వ్యక్తికరించే సామర్థ్యం లేకపోవడం, భావోద్వేగాలను నిర్వహించలేకపోవడం, హైపోథాలమిక్ పిట్యూటరీ అడ్రినల్ రివర్సల్ అంటే ఒత్తిడికి అండర్ యాక్టివ్ కార్టిసాల్ ప్రతిస్పందన, ఎమోషనల్ ఈటింగ్ తరచుగా ఆటో పైలట్‌లో జరుగుతుంది. ఆహారం ఎక్కువగా కోపింగ్ మెకానిజమ్‌గా ఉపయోగించబడుతుంది. ఇది అలవాటుని బలపరుస్తుంది.

**ఆహారాన్ని ఎందుకు ఎంచుకోవాలి..**

తినడం కోపింగ్ మెకానిజంగా మారేందుకు అనేక కారణాలు ఉన్నాయి. బాధ, ఆందోళన వల్ల రావొచ్చు. మనం తినేటప్పుడు దోపమైన విడుదలవుతుంది. ప్రజలకు మంచి అనుభూతిని కలిగించే మెదడు అణువు డోపమైన్.

ఫుడ్‌కి సంబంధించి, మేము రోజూ చేసే పనులు, అలవాట్లు కూడా చూస్తే.. మీరు ఆతృతగా ఉన్నప్పుడు ఎప్పుడు తింటే, ఒత్తిడి మొదటి లక్షణం మీకు తెలియకుండానే ఆహారం కోసం వెళ్ళొచ్చు. అదనంగా, ఆహారం ప్రతి చోటా అందుబాటులో ఉంది. మరియు చట్టబద్ధమైంది. ఫుడ్‌కి సంబంధించిన ఫొటోస్, సందేశాలు మీకు మరింత ఆకలిని పెంచుతాయి.

**మీరు ఎమోషనల్ ఈటింగ్‌ని ఎలా గుర్తించాలి..**

**కింది లక్షణాలను గమనించండి.**

కొన్ని ఫుడ్ ఐటెమ్స్‌కి వస్తే అస్థిరంగా ఉంటాయి.

బలమైన బాధలో ఉన్నప్పుడు తినాలనిపిస్తుంది. వారు నిజానికి ఆకలితో లేకపోయినా తినాలని కోరిక ఉంటుంది. ఎందుకంటే తినడం వారికి రిలీఫ్ ఇస్తుందని, హ్యాపీగా ఉందని అనుకుంటారు.

# మీరు మీ ఆహారంలో తృణధాన్యాలు ఉపయోగిస్తున్నారా? ఈ వాస్తవాలను ఎప్పటికీ మర్చిపోవద్దు



ఇటీవలి కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. జనం జంక్‌ఫుడ్‌కు దూరమై ఆరోగ్యకరమైన ఆహారం వైపు మొగ్గు చూపుతున్నారు. తృణధాన్యాలు ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన ఆహారం. గత దశాబ్ద కాలంగా తృణధాన్యాల వినియోగం పెరుగుతోంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు చిరుధాన్యాలు తింటే షుగర్ అదుపులో ఉంటుందని చెబుతున్నారు. ఏదైనా ఆహారం దాని ప్రయోజనాలను కలిగి ఉంటుంది, సమస్యలు కూడా ఉన్నాయి. తృణధాన్యాలకు దీని నుండి మినహాయింపు లేదు.

1. తృణధాన్యాలు అంటే ఏమిటి? గోధుమలు మరియు వరితో పాటు, మినుము, సజ్జ, నవనే, బరగు, అర్క, సామె, అక్కడి, కొరలె, మొక్కజొన్నలను కూడా తృణధాన్యాలు లేదా చిరు ధాన్యాలు అంటారు. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇది చాలా పోషకమైనది మరియు అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉంటుంది. కార్బోహైడ్రేట్ కంటెంట్ బియ్యంలో సమానంగా ఉంటుంది. కానీ ఇందులో పీచుపదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తృణధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రిస్తుంది. తృణధాన్యాలు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, సమస్యలు కూడా ఉన్నాయి. దీని వినియోగం మలబద్ధకం మరియు అపానవాయువుకు కారణం కావచ్చు.

2. తృణధాన్యాల వల్ల సమస్యలు ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, తృణధాన్యాలు రుక్ష గుణాన్ని కలిగి ఉంటాయి, అంటే ఎండబెట్టడం మరియు తేలికపాటి స్వభావం. వాటి పోషక గుణాలు శరీరంలోని నీటిని ఎక్కువగా గ్రహిస్తాయి. ఈ రెండు గుణాలు వాతాన్ని పెంచుతాయి, ఇది మలబద్ధకం, అపానవాయువుకు దారితీస్తుంది. ఇప్పటికే అంతర్గత పొడి, వాత సంబంధిత సమస్య ఉన్నవారికి తృణధాన్యాల వినియోగం ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది.

3. తృణధాన్యాలు తినే ముందు ఇలా చేయండి ధాన్యాల నుండి మలబద్ధకం మరియు ఉబ్బరాన్ని నివారించడానికి ఈ సాధారణ చిట్కాలను అనుసరించండి. ధాన్యాలను వండడానికి ఉపయోగించే ముందు కనీసం ఐదు నుండి ఆరు గంటలు నానబెట్టడం, నానబెట్టడం ధాన్యం యొక్క పోషక విలువలను పెంచడానికి సహాయ పడుతుంది మరియు వంట సమయం కూడా తగ్గిస్తుంది. ఉడుకుతున్నప్పుడు నెయ్యి, కల్లుప్పు, పొడి అల్లం పొడి వేయాలి. తృణధాన్యాలు తినేటప్పుడు ఉడికించిన కూరగాయలను ఎక్కువగా జోడించండి. తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవద్దు. తగినంత పోషకాలను పొందడానికి మీ భోజనంలో ఒక్కసారి మాత్రమే వడ్డిస్తే సరిపోతుంది. ఆ ఆహార భాగానికి కూడా శ్రద్ధ వహించండి. ఎందుకంటే అధిక వినియోగం దుష్ప్రభావాలు కలిగిస్తుంది. ఏ రకమైన ప్రాసెస్ చేసిన ఆహారం అనారోగ్యకరం. అది తృణధాన్యాలు కావచ్చు లేదా దాని పిండి కావచ్చు. ధాన్యాన్ని ప్రాసెస్ చేయడం వల్ల దానిలోని అన్ని పోషకాలు తొలగిపోతాయి. ప్రాసెస్ చేసిన మిల్లెట్లను తినడం వల్ల ఏమీ మంచిది కాదు. వీలైనంత వరకు తృణధాన్యాలు ఉపయోగించండి లేదా ఇంట్లో పిండిని తయారు చేయండి.

4. ఏ ధాన్యాన్ని ఎప్పుడు తినాలి? ధాన్యాల విషయానికి వస్తే, మీరు మీ ఆహారంలో చేర్చుకునే అనేక రకాల ధాన్యాలు ఉన్నాయి. ఇవి ఏడాది పొడవునా మార్కెట్‌లో లభిస్తాయి. అయితే, తృణధాన్యాల వినియోగం విషయానికి వస్తే అనుసరించాల్సిన విషయం ఏమిటంటే కాలానుగుణతను జోడించడం. అన్ని కాలాలలో అన్ని రకాల ధాన్యాలు తినకూడదు.

చలికాలం: బజ్రా మరియు మొక్కజొన్న చలికాలం కోసం సరైన ఎంపికలు. ఈ సీజన్‌లో ఈ తృణధాన్యాలు ప్రత్యేకంగా పండిస్తారు. అందువల్ల, వాటిని తీసుకోవడం మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయపడుతుంది.

వేసవి: వేసవిలో మొక్కజొన్న మరియు మిల్లెట్ ఎంచుకోండి. ఈ రెండు ధాన్యాలు వేసవి రోజులలో మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచుతాయి మరియు మీ అధిక శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి.

ఉపవాసం: మీరు ఉపవాసం ఉన్నప్పుడు, రాజ్‌గిరా మరియు అదే తినండి. ఈ రెండు గింజలు మిమ్మల్ని రోజంతా చురుకుగా ఉంచడానికి అన్ని పోషకాలను అందిస్తాయి.

మీ ఆహారంలో ధాన్యాలు చేర్చుకుంటే అన్నం మానేయకండి. మీరు వేర్వేరు ఆహారాలలో రెండింటినీ కలిగి ఉండవచ్చు. బియ్యం ఆరోగ్యకరమైనది మరియు మీ రోజువారీ ఆహారంలో భాగం కావాలి.

# ఎప్పుడు పడితే అప్పుడు స్నానం చేస్తున్నారా? సమస్యలు తప్పవంటున్న పరిశోధనలు



స్నానం.. ప్రతి ఒక్కరి జీవితంలో సాధారణ దినచర్య. ఉదయమో లేదా సాయంత్రమో ఎవరికి వీలైనదానిని బట్టి వారు తమ శరీరాన్ని శుభ్రం చేసుకునే చర్య. కొందరు రోజుకు ఒకసారి, మరికొందకు రోజుకు రెండుసార్లు, ఇంకొందరు రెండు, మూడు రోజులకు ఒకసారి స్నానం చేస్తుంటారు.

శరీరక చర్యలు ఒకదానితో ఒకటి సంబంధాన్ని కలిగి ఉంటాయి. భోజనం చేసిన తర్వాత స్నానం చేయకూడదని మన పెద్దలు తరచుగా సలహా ఇస్తుంటారు. ఆయుర్వేదం కూడా దీనికి వ్యతిరేకంగా గట్టిగా సిఫార్సు చేస్తోంది. ఇది కేవలం స్నానం చేయడమే కాదు. చాలా సాధారణమైన కొన్ని ఇతర స్నానపు అలవాట్లు జీర్ణవ్యవస్థను మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు. మన శరీరం సంక్లిష్టమైన మార్గాల్లో పనిచేస్తుంది. మన చర్యలన్నీ సంభావ్య పరిణామాలను కలిగి ఉంటాయి. స్నానపు ఆచారాలు ఖచ్చితంగా వాటిలో ఒకటి.

తలస్నానం చేసే ముందు ఒక గ్లాసు నీరు తాగాలి: స్నానం చేసే ముందు ఒక గ్లాసు వెచ్చని లేదా గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీటిని తాగాలి. నీరు శరీరంలోని రక్తపోటు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. వెచ్చని నీరు తాగడం వల్ల మీ శరీరాన్ని లోపలి నుండి వేడి చేస్తుంది. దీని ఫలితంగా రక్త నాళాలు విస్తరిస్తాయి. వాటి ద్వారా మరింత రక్తం ప్రవహిస్తుంది. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. ఇది చర్మం యొక్క ఉపరితలంపై ఇదే విధమైన ప్రసరణ వ్యవస్థ విస్తరణకు దారితీస్తుంది.

భోజనం చేసిన తర్వాత తలస్నానం చేయవద్దు: కడుపు, ప్రేగుల్లోని వెచ్చని శక్తి అయిన జీర్ణ మంటను బలహీనపరుస్తుంది. ఇది జీర్ణక్రియ, శోషణ మరియు పోషకాల సమీకరణకు సహాయపడుతుంది. తిన్న తర్వాత శరీరం జీర్ణవ్యవస్థకు రక్తాన్ని పంపి జీర్ణక్రియ ప్రక్రియలో సహాయపడుతుంది. అలాగే స్నానం చేయడం వల్ల కడుపు నుండి ఈ రక్త ప్రవాహాన్ని చెదిరిపోతుంది. చర్మం యొక్క ఉపరితలంపైకి బదులుగా పరుగెత్తుతుంది. భారీ భోజనం తర్వాత తలస్నానం చేయడం.. కొన్ని సందర్భాల్లో, తిమ్మిరి, అజీర్ణం లేదా ఉబ్బరంకు దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటే, భోజనం చేసిన తర్వాత కనీసం ఒక గంట తర్వాత స్నానం చేయడం అనువైనది. దీనికి విరుద్ధంగా, భోజనానికి ముందు స్నానం చేయడం వల్ల మీ శరీరం పునరుజ్జీవింపబడుతుంది. శక్తిని పొందుతుంది.

సూర్యాస్తమయం తర్వాత తలస్నానం చేయడం మానుకోండి: సూర్యాస్తమయం తర్వాత శరీరం చల్లబడటం ప్రారంభిస్తుంది. ఇది పడుకునే సమయానికి సంకేతం. పడుకునే ముందు తలస్నానం చేయడం వల్ల శరీరంలోని వేడిని బంధించే చర్మ రంధ్రాలను అడ్డుకోవచ్చని నిపుణులు వివరించారు. ఇది శరీర ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణమవుతుంది. ఇది వాస్తవానికి ఈ సిగ్నల్ ప్రక్రియలో మీ రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. లి మీరు తలస్నానం చేసినప్పుడు, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, మీ సున్నితమైన ఇంద్రియ అవయవాలను రక్షించడానికి మీ ముఖానికి గది ఉష్ణోగ్రత నీటిని ఉపయోగించేందుకు గుండె స్థాయి కంటే తక్కువ గోరువెచ్చని నీటిని ఉపయోగించాలని నిర్ధారించుకోండి. కొద్దిగా వేడి నీటిని పిల్లలకు, సీనియర్ సిటిజన్లకు మరియు అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రమే ఉపయోగిస్తారు. చల్లటి నీటి స్నానం వల్ల గాయం వల్ల వచ్చిన వాపు తగ్గుతుంది. మీ శరీరం నుండి లాక్టిక్ యాసిడ్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీ రక్త నాళాలు బిగుతుగా మారేలా చేస్తుంది. మీ కొల్లాజెన్ మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మీరు స్నానం చేసే ముందు పూర్తి శరీర ఆయిల్ మసాజ్ కూడా చేయవచ్చు.

# డయాబెటిక్ పేషెంట్స్ బఠాణీలు తింటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!



చలికాలం స్టార్ట్ అవుతోంది. మార్కెట్లో పచ్చి బఠాణీలు దర్శనమిస్తూనే ఉంటాయి. బఠాణీలు ఏ వంటకంలో వేసినా దాని టేస్ట్ పెంచుతాయి. ఏ కూరలో అయినా ఇట్టే కలిసిపోతుంది. పచ్చి బఠానీలను బంగాళాదుంప, వంకాయ కూరల్లో వేసుకుంటే.. అద్భుతంగా ఉంటాయి. బఠాణీలతో మటర్ పన్నీర్, పరాఠాలు, కచోరీలు కూడా తయారు చేసుకుంటారు. బఠాణీలలో పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు.

**షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..**

ఇతర కూరగాయలతో పోలిస్తే బఠాణీలోలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి తింటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. బఠాణీలలో ఫైబర్, ప్రొటీన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి.

**చర్మానికి మేలు చేస్తాయి..**

బఠాణీలలో చర్మానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. బఠాణీలలో బి6, విటమిన్ సీ, ఫోలిక్ యాసిడ్ ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. బఠాణీలలోని పోషకాలు.. ఫ్రీ రాడికల్స్ కారణంగా చర్మానికి హాని కలగకుండా కాపాడతాయి. పచ్చి బఠానీల్లో అధికంగా ఉండే విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మారోగ్యాన్ని కాపాడటంతోపాటూ ముడతలు పడకుండా చేస్తాయి.

**ప్రొటీన్ మెండుగా ఉంటుంది..**

బఠాణీలు ప్రొటీన్ స్టోర్ హౌస్. వెజిటేరియన్స్‌కు బఠానీలు బెస్ట్ ప్రొటీన్ సోర్స్. బఠాణీలలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. ప్రొటీన్, పీచు పదార్థం ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారు వీటిని తీసుకుంటే మంచిది.

**కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటుంది..**

బఠాణీలు తినడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. బఠా నీలలో నియాసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ట్రైగ్లిజరైడ్స్ ఏర్పడకుండా నిరోధిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో బఠానీలు సహాయపడతాయి.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..**

వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ప్లవనాయిడ్లు, కెరొటినాయిడ్లు వ్యాధినిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి. వీటిల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్, అల్జీమర్స్ లాంటి వ్యాధుల బారినపడకుండా వీటిల్లోని పోషకాలు అడ్డుకుంటాయి.

## వైభవంగా శ్రీ గౌరి పరమేశ్వరి అమ్మవారి ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో శ్రీ గౌరీ పరమేశ్వరుల173వ ఉంజల్ సేవకార్యక్రమం ఘనంగా జరిగింది. బోఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కొణతాల ఈశ్వరరావు పుష్పలత దంపతులు, కుటుంబం సభ్యులు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమములో శ్రీ గౌరీ పరమేశ్వరి అమృతవర్షిని పెతకం శెట్టి సుజాత శిష్య బృందం సభ్యులు కోలాటం నిర్వహించ బడింది. కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజీ కోశాధికారి కర్రీ శివ సూర్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం అతి వైభవంగా జరిగింది.

## బాలగైరమ్మను ఊరేగింపులో వైసీపీ నేత భాస్కర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోనిశ్రీ నూకాంబిక ఆలయం సమీపంలో విల్లూరి వారి వీధిలో బాలగైరమ్మ నిలుపుదల మహోత్సవం ఘనంగా జరిగింది. బాల గైరమ్మను గవరపాలెం వీధులలో ఘనంగా ఊరేగించారు. విగ్రహ దాత మద్దాల ఈశ్వరరావు దంపతులు, తొలి పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. విల్లూరి షర్మిల, బొడ్డేడ కళ, పెతకం శెట్టి అంబికా, విల్లూరి అమ్మాజీ, నూకేశ్వరి, వి .రవి, పి రాము, పి చిన్న, వి నారాయణరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్ బి కే లు, సెక్రటేరియట్‌లలో బిజినెస్ కరస్పాండెంట్ ఫోన్ నంబర్‌ను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఎల్ డీఎం లకు ఆదేశాలు ఇచ్చారు. రైతులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇ క్రాప్ బుకింగ్ 100 శాతం జరగాలి అని ఆధేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి,వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ చిక్కాల రామారావు, వ్యవసాయ అధికారి లీలావతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## మంత్రి రజినీ ని కలిసిన కన్నేటి సుబ్బారెడ్డి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** మంత్రి విడుదల రజినీ నగరం లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి రజినీని 12 వ వార్డు వైసీపీ వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

### దివ్యాంగులు విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగులు విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్ లకు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డా.యస్.డి.వి.రమణ తెలిపారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన జారీ చేశారు. మండలంలోని ఉన్నత పాఠశాలలలో9, 10 తరగతి చదువుచున్న దివ్యాంగులు విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేయుటకు మండల విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని కోరారు. దివ్యాంగులైన విద్యార్థిని విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించి, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు శాఖకు నకలును అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

# దొంగ గెడ్డ సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో సత్యనారాయణపురం పంచాయితీలో ఏ ళ్ల తరబడిరైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి ప్రవహించే దొంగ గెడ్డ సమస్య ను శాశ్వతంగా పరిష్కారం చేయకుంటే మంత్రి గుడివాడ. అమర్ నాథ్ (మింది లో ఉన్న) ఇంటి ముందు ధర్నా చేస్తామని అఖిల పక్ష పార్టీలు తెలిపాయి. శనివారం మండలం లోని సత్యనారాయణ పురం దొంగ గెడ్డ వద్ద గ్రామస్తులు తో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు.ధర్నా నుద్దేశంచి అఖిల పక్ష పార్టీలు నాయ కులు మాట్లాడుతూ అనకాపల్లి కూత వేటు దూరంలో ఉన్న సత్యనారాయణ పురం, మూల పేట, ముస్లిం కాలనీ దేవినగర్ కు సరైన రహదారులు లేక గెడ్డ దాటుకుని వెళ్లవలసి వస్తోంది. గ్రామం మధ్యలో నుంచి ప్రవహిస్తున్న దొంగగెడ్డ అకస్మాత్తుగా పొంగి ప్రవ హించడం వలన సత్యనారాయణపురం, మూలపేట గ్రామాలకు చెందిన ప్రజలు, స్కూల్ పిల్లలు, నానా అవస్థలు పడుతు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గెడ్డలో నుంచి ఇంటివెళ్ళవలసి వస్తుంది అని గతంలోదొంగ గెడ్డ వల్ల వరద వచ్చి పెను ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయంలో రైల్వేశాఖ, నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఏ కారణం చేతనో 3 సంవత్సరాలు గడు స్తున్నా పనులు ప్రారంభం కాలేదన్నారు. వెంటనే స్థానిక పార్లమెంటు సభ్యులు డాక్టర్ బీశెట్టి సత్యవతి, మంత్రి గుడివాడ అమర్ నాథ్ లు రైల్వేశాఖ, నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి దొంగగెడ్డ దారి మళ్లించి ప్రజల రాకపోకలకు అండ్ బ్రిడ్జికి మరోపక్క రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే శిథిలమైన సత్యనారాయణపురం వెళ్లే ప్రధాన రహదారి మరమతులు చేయాలని, మూలపేట గ్రామం ప్రధాన రహదారిని వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ అనకాపల్లి సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ, బి ఎస్ పి జిల్లా నాయకులు సూది కొండ. మాణిక్యాలరావు, తెలుగు దేశం పార్టీగ్రామ నాయకులు జోగా. భాను, జనసేన నాయకులు ఆలం శంకర్, అనకాపల్లి సేన నాయకులుజోడా. దిలీప్, గ్రామస్తులు, ఉగ్గినవాను, చొప్పపూర్ల చంద్ర రావు,శిరసా పల్లి. వెంకటరమణ,పలక.నాగేశ్వరరావు,సిరా. అప్పలరాజు, సునీల్ కుండల. రాజు, కోన. దుర్గ ప్రసాద్, వి. నాగేశ్వారరావు యువకులు,పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# అమరావతి రైతులకు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అమరావతి రైతుల పాదయాత్రకు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని మాజీ శాసనసభ్యుడు అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా సత్యనారాయణ కోరారు. శుక్రవారం స్థానిక గవరపాలెంలో ఉన్న తన కార్యా లయంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనితీ రుకు వివేకానంద రెడ్డి కేస్ నిదర్శనం అన్నారుఅమరావతి పాదయా త్రకు ప్రజలందరూ సంఘీభావం తెలపాలని కోరారు.ఉత్తరాంధ్రను దోచుకోవడం కోసమే మంత్రుల రౌండ్ టేబుల్ సమా వేశం. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కాదని విమర్శించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వే జోన్,తుమ్మపాల సుగర్ కోసం మంత్రులు ఎందుకు మాట్లాడడం లేదు రౌండ్ టేబుల్ సమావేశంలో ఉత్తరాంధ్ర సమస్యలపై మంత్రులు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.రోడ్లపై ఒక్క గుంత కూడా పూడ్చలేని మీకు ఉత్తరాంధ్ర పై మాట్లాడే నైతిక హక్కు లేదు.విశాఖ గర్జన అట్టర్ ప్లాప్ కాబట్టే రైతుల పాదయాత్ర అడ్డుకుంటున్నారు. వివేకానంద రెడ్డి కేసులాగే వై యస్ స్ జగన్ మోహన్ రెడ్డి కేసులను పక్క రాష్ట్రాలకు బదలయించాలి.ప్రశ్నస్తే దాడులు, అక్రమ కేసులు బనాయిం చడం తప్పా, సమాధానాలు ఇవ్వరు.

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే ముఖ్యమంత్రి మంత్రులకు ఇచ్చిన దిశానిర్దేశమా తెలపాలి.

అసలు రైతులు పాదయాత్ర చేస్తే వైకాపా నాయకులకు భయమేందుకు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, రాష్ట్ర SC సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, జిల్లా టి ఎన్ టి యు సి నాయకులు పిట్ల రాజు, క్లస్టర్ ఇంచార్జీ తలారి కాశీ నాయుడు, ఆకుల నానాజీ,మామిడి రాధాకృష్ణ, కరణం రమణ, రాకోటి చినఅప్పారావు, తెలుగు యువత నాయకులు చందక నరసింగ్, జోగా భాను, సిరసపల్లి రమేష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు గురుకులం బాలికల వసతి గృహంలో 145 మందికి కంటి పరీక్షలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతరామరాజు జిల్లా కలెక్టర్, ప్రెసిడెంట్ సుమిత్ కుమార్ ఐ ఎ ఎస్ మరియు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రోణంకి. గోపాలకృష్ణ ఐ ఎ ఎస్ గారిఆదేశాలమేరకు పాడేరు లోని బాలసదన్ బాలికల హోమ్ లో మరియు APTWR జూనియర్ కాలేజీ (బాలికల )లో అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి సహకారం తో ఐ స్క్రీనింగ్ కార్యక్రమం జరిగింది.

రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు గారి ఆధ్వర్యంలో సుమారు 145 మందికి ఐ స్క్రీన్ చెకప్ చేయడమైనది. బాలసదన్ నిర్వాహకులు హేమ మేడం గారు రెడ్ క్రాస్ కు కృతజ్ఞతలు చెప్పారు. మరియు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కిషోర్ బాబు గారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా ఐ స్క్రీనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఇలాంటి కార్యక్రమంలు రాబోతున్న రోజులలో మరిన్ని చేయాలని, స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. విజన్ కోఆర్డినేటర్స్ సోములు, నాయుడు ఆదేశాల మేరకు ప్రసాద్ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ పి. సాయికుమార్ మరియు CEC సత్య నారాయణ గారు పాల్గొని అందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ ట్రసరర్ టి. అప్పారావు ,జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి మేడం, ఎ న్ మ్ భాగ్యలక్ష్మి మేడం, జూనియర్ కాలేజీ. టీమ్ లీడర్స్ రాహేలు,దేవి, చోదన, జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్, లైఫ్ మెంబెర్స్, లోహితాస్ గారు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎన్. కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ఎన్టిపిసి సందర్శించిన అనకాపల్లి ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలంలో గల ఎన్టీపీసీ ని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి ,పరవాడ ఎంపీపీ శ్రీమతి పైలా వెంకట పద్మలక్ష్మి ప్రముఖ వైద్యులు డాక్టర్ కె విష్ణుమూర్తి శనివారంసందర్శించారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ సి. జి. ఏమ్ గిరీష్ చంద్ర చౌక్షే , జి. ఎమ్ లు, ఎన్టీపీసీ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీపీసీ లో జరుగుతున్న వుత్పత్తి సి.ఎస్.ఆర్ నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎమ్.పి గారికి వివరించడం జరిగింది...అనంతరం ఎం.పి బొగ్గు లభ్యత, వినియోగము వివరాలను, విద్యుత్ వుత్పత్తీ వివరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎన్టీపీసీ ప్లాంట్ లోపలికి వెళ్ళి అన్ని విభాగాలను పరిశీలించారు. తదనంతరం 25 మెగావాట్ల సోలార్ ఫ్లోటింగ్ విద్యుత్ ప్లాంట్ ను సందర్శించి సి.జి.ఎం కి ఫ్లైయాష్ పొల్యూషన్ వలన స్థానికులకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసిఅధికారులుప్రకాశరావు,మల్లయ్య,కృష్ణారెడ్డి,చౌదరి, శ్రీమంత మహాపాత్రో,రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పైలా శ్రీనివాసరావు,వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , సర్పంచులు శిరిపురపు అప్పలనాయుడు, బొండా కనకారావు,ఎంపిటిసిలు సప్ప ప్రభ సన్యాసిరావు,అరిజిల్లి దేవిరవి,గెడ్డం పుష్ప చంద్రరావు,వైస్ సర్పంచులు బండారు రామారావు,వెన్నెల సన్యాసి రావు, జూనియర్ అప్పలనాయుడు, కూంద్రపు తాతాజీ,వెన్నెల సింహాద్రి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ క్రాకర్స్ పై 'లోటస్' ఇన్స్టిట్యూట్ విద్యార్థుల అవగాహన ర్యాలీ



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా లోటస్ ఇన్స్టిట్యూట్ ఆఫ ఏవియేషన్ అకాడమీ విద్యార్థులు 'ప్రి-దివాళి' వేడుకలతో పాటు గ్రీన్ క్రాకర్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రీన్ రామాటాకీస్ దరి ఉన్న ఇన్స్టిట్యూట్ నుండి విద్యార్థుల అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన అకాడమీ ఎండి కృష్ణ నర్ర మాట్లాడుతూ పర్యావరణానికి విఘాతం కలిగించే చైనా, కార్పొరేటర్స్ తయారుచేసే క్రాకర్స్ వాడకూడదని కోరారు. గ్రీన్ క్రాకర్స్ మాత్రమే కొనుగోలు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవియేషన్ అకాడమీ ప్రిన్సిపాల్ పూసపాటి ప్రసాదరాజు, బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా శానిటరీ ఇన్స్పెక్టర్ ల బదిలీలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** నగర పారిశుద్ధ్యానికి విశేష కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ సభ్యులు నగర మేయర్ ను ఆమె క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని శానిటరీ ఇన్స్పెక్టర్ల బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శానిటరీ ఇన్స్పెక్టర్ బదిలీలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎటువంటి పైరువీరులు లేకుండా సజావుగా జరిగాయని తెలిపారు. అలాగే ఇన్స్పెక్టర్ లందరూ పారిశుద్ధ్య నిర్వహణ లో నిబద్ధతతో పని చేస్తూ నగర సుందరీకరణ కొరకు పాటుపడాలని తద్వారా నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదట బ్యాంకులో నిలిపేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నానని, ఇటీవల నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ లో మూడో ర్యాంక్ రావడంతో ఢిల్లీలో ఆ అవార్డును అందుకున్నానంటే ఆ ఘనత పారిశుద్ధ కార్మికులు శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సూపర్వైజర్ లు పై అధికారులు కృషి ఉందని కొనియాడారు.

అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ విశాఖని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అహోరాత్రులు సేవలందిస్తామని, విశాఖను స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు సాధించేందుకు కష్టపడి పని చేస్తామని మేయర్ కు తెలిపారు.

## కవిరిపల్లిలో గడప గడపకు



**పార్వతీపురం/ మక్కువ, (విశాఖ సమాచారమ్):** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మక్కువ మండలం కవిరి పల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శని వారం నిర్వహించారు. గ్రామాల్లో గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించుటకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దోహదపడుతుందని ఆయన చెప్పారు. పేద ప్రజల పక్షపాతి ప్రభుత్వం అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి కలిగిన లబ్ధిని వివరిస్తూ కర పత్రాలను ప్రజలకు ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఆదుకుంటుందని ఆయన వివరించారు. పేదలు విద్యకు దూరం కాకూడదు అని అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాలను ప్రవేశ పెట్టి ఎంత మంది పిల్లలు ఉన్న వారందరికీ ఈ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివే వారికి విద్యా దీవెన క్రింద పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్ పరిపాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం, వై.ఎస్ ఆర్ చేయూత తదితర పథకాల క్రింద ఆర్థిక సహాయం జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఫ్యాషన్ షో



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దీపావళి పర్వదినం సందర్భంగా విశాఖలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ ఇంటర్నేషనల్ ఫాషన్ డిజైన్ తమ వద్ద శిక్షణపొందుతున్న విద్యార్థులతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటుచేసింది. ఈ సందర్భంగా ద్వారకానగర్ శిక్షణా సంస్థ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో అద్భుత డిజైన్లలో, నాణ్యమైన వస్త్రాలతో రూపొందించిన దుస్తులు వస్త్ర ప్రియులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సంస్థ యాజమాన్యం, విద్యార్థులు ప్రదర్శనకు విచ్చేసిన వినియోగదారుల సమక్షలో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎమ్‌డీ టెంక హేమసుందర్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ఫాషన్ డిజైనింగ్,ఇంటీరియర్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ లలో డిప్లొమో కోర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులు, ప్రతిభావంతులైన ఉపాధ్యాయసిబ్బంది ఇచ్చిన శిక్షణలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. దాదాపు ఏభై మంది విద్యార్థులు ఉపాధ్యాయుల నేతృత్వంలో రూపొందించిన వస్త్ర,ఇంటీరియర్ శ్రేణి అందరినీ ఆకట్టుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఉపాధ్యాయసిబ్బంది అమృత హెల్డర్, అతిధిషా, daisy హిమనీ,భార్గవి,జగదీశ్ తదితరుల పర్యవేక్షణలో రూపొందించిన ప్రదర్శన విశాఖలో ఫ్యాషన్ ప్రియులకు అరుదైన అవకాశంగా చెప్పవచ్చు.

# నవంబర్ 1వ తేదీ నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబరు 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం విధిస్తున్నందున జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ప్రదర్శన, తయారు చేయరాదని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను, ఫ్లెక్సీ తయారీదారులను ఆదేశించారు. ఈ విషయమై శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుందని చెప్పారు. స్వాగత ద్వారాలు ప్రకటనలు అభినందనలు తెలిపే బోర్డులు మొదలైనవన్నీ ప్లాస్టిక్ ఫ్లెక్సీ లను ఉపయోగించకుండా పర్యావరణ హితమైన గుడ్డ బ్యానర్లను వినియోగించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు అధికారులు ఈ విషయమై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఫ్లెక్సీల తయారీదారులు ఇప్పటి నుండే సంసిద్ధులు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ లు కనకారావు కృష్ణవేణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. శ్రీధర్, జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీదారులు పాల్గొన్నారు.

# కృష్ణగిరి జిల్లాలో భారీ వర్షాలకు చెరువులు తెగి తెలుగు రైతులకు భారీ నష్టం



బెంగళూర్, (అర్ఎన్ఐ): కర్ణాటక సరిహద్దులోని తెలుగు ప్రజలు అధికంగా నివసించే తమిళనాడుకు చెందిన కృష్ణగిరి జిల్లా హెచ్ శెట్టిపల్లి లోవున్న 120 ఎకరాల విస్తీర్ణంలో గల భారీ చెరువు, కూటురు లోని 150 ఎకరాల విస్తీర్ణంలో వున్న రాయాలాచారి చెరువులు మొన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు కట్టలు తెగిపోయి ఈ రెండు చెరువుల క్రింద సాగు అవుతున్న ఉద్యానవన, వ్యవసాయ పంటపొలాలకు భారీ నష్టం జరిగింది.షుమారు 500ఏకరాలకు పైగా కాప్సికం,చామంతి,కూరకాయల తోటలు,వ్యసాయ పంటలు పూర్తిగా ధ్వంసం అయినాయి.

తెలుగు ప్రజలు పూర్తిగా నివసించే ఈ ప్రాంతంలో ఈ దెబ్బతిన్న పంటపొలాలు అన్ని కూడా తెలుగు రైతులవని జిల్లాలోని డెంకినికోట తాలూకా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) నేత వై జయరామన్ అర్ ఎన్ ఐ వార్తా సంస్థకు తెలిపారు.ప్రభుత్వం వెంటనే అదుకోకుంటే తెలుగు రైతులు ఐదెళ్లవరకు కోలుకుని తమ భూములు సాగు చేసుకోలేని స్థితి వుందన్నారు.

ఈ రెండు సాగునీటి భారీ చెరువుల కట్టలు తెగి వాటి క్రింద సాగవుతున్న పంటపొలాలకు జరిగిన నష్టం పరిశీలించేందుకు ఈరోజు సీపీఐ కిచెందిన తెలుగు వారైన "తళి" నియోజకవర్గ శాసనసభ్యుడు టి. రామ చంద్రన్(ఇక్కడనుండి మూడవ సారి ఎన్నికయ్యారు) తనతో పాటు జిల్లా స్థాయి పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్,వ్యవసాయ, హర్టే కల్చర్, రెవెన్యూ అధికారులతో పర్యటించి సమీక్షించి వెంటనే నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుని దెబ్బతిన్న చెరువుల కట్టలు, 100కి పైగా కూలి పోయిన విద్యుత్ స్థంబాలు తిరిగి వేసి యుద్ధప్రాతిపదికన అన్ని విధాలా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎం ఎల్ ఏ రామచంద్రన్ తో పాటు సీపీఐ నాయకులు వై.జయరమన్,మంజునాథన్ ,కెలమంగలం యూనియన్ చైర్మన్ పి కేశవమూర్తి ఇతర అధికార్లు పాల్గొన్నారు.

# నూతన భాష్యం దిశగా గడప గడపకు వెళ్తున్నాం.. డిప్యూటీ సీఎం బూడి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగుల సచివాలయం వరుసగా 5వ రోజు సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడప గడపకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు.

**అంగన్వాడీ లో సందడి**

అంగన్వాడీ కేంద్రంలో మంత్రి చిన్నారులతో కలసి సందడి చేశారు. వారితో పాటు కింద కూర్చుని పిల్లలను తన చాకచక్యం మచ్చిక చేసుకుని వారితో సరదా మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రం వారికి అందిస్తున్న వసతులపై తనదైన శైలిలో అడిగి తెలుసుకున్నారు.

**ప్రతి గడపలో ఆనందమే**

మంత్రి ముత్యాలనాయుడు రాకతో మడుగుల గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తమ ప్రియతమ నేత వస్తున్నాడని ప్రజలు ఘనంగా స్వాగతిస్తూ మురిసిపోయారు. తొలుత స్థానికంగా ఉన్న దర్గా లో ముస్లిమ్ సోదరులతో కలిసి రాష్ట్రం శస్యశ్యామలం ఉండాలని, సీఎం జగన్, డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఊరంతా శాలువలతో సత్కారాలు, హారతులతోను, పూలవర్షం, డప్పుల మోతతో హెూరెత్తించారు. లబ్ధిదారుల అమలవుతున్న సంక్షేమ పథకాలను వారికి మంత్రి వివరించి చెప్పగా వారు సీఎం జగన్ వల్లే పథకాల అడుకుంటున్నామని మంత్రికి వివరించారు. అనంతరం గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి 30 లక్షలు రూపాయల నిధులు ఇవ్వనున్నట్లు గ్రామస్థుల తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వాలంటీర్ T.నరేష్‌ని అభినందించి శాలువతో మంత్రి సత్కరించారు.

**సామూహిక శ్రీమంతాలు**

గడప గడపకు పర్యటనలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు, గర్భిణిలను మంత్రి ఆశీర్వదించి యోగక్షేమాలను అడిగితెలుసుకుని, పుట్టబోయే బిడ్డలకు వైసీపీ ప్రభుత్వం పసిప్రాయం నుండే అన్ని విధాల అంగన్వాడీ విద్య నుండి పీజీ వరకు వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.

# ముడసర్లోవ పార్కుకు పూర్వ వైభవం




ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు ముడసర్లోవ పార్క్ లో శనివారం సుమారు 23 లక్షల నిధులతో 25రకాల కొత్త ఆట వస్తువులు ఏర్పాటు కొరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత ఆధ్వర్యంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి ఎం ఆర్ డి ఎ . చైర్మన్ అక్కరమాని విజయనిర్మల చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ముడసర్లోవ పార్కును అన్ని సదుపాయాలతో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-2 జోనల్ కమిషనర్ బి .రాము ఎ.ఇ అప్పాజీ, సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రావు, పిల్లి వీర్రాజు వెంకట్ రెడ్డి, జగన్, శ్రీను, గోవింద్, ట్రావెల్ రాజు, పోలరావు, ఆర్. ఎస్. నాయుడు, కనకరాజు, రమణ, రాము, అప్పారావు, సూరిబాబు, నారాయణ, భాస్కర్ రావు, మహిళా నాయకులు మహేశ్వరి, బేగం, పద్మ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో పలు సంస్కరణలు



అముదాలవలస: విద్య, వైద్యం సగటు వ్యక్తి కి చేరడం ద్వారా నే అసలైన అభివృద్ధి సాకారం అవుతుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య రంగంలో పలు సంస్కరణలు ద్వారా పేదవానికి వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మరో సంక్షేమ పథకం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ( ఇంటింటికి వైద్యం ) అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఉన్న దీర్ఘకాలక వ్యాధులతో బాధపడుతున్నటు వంటి రోగులకు సేవలను అందించడానికి ప్రవేశపెట్టినదే ఇంటింటి వైద్యం అని అన్నారు. అముదాలవలస స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం మొబైల్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రజలు ఆరోగ్యపరంగా ఏదైనా అనుమానం ఉంటే మన డాక్టర్ ద్వారా మనమే అడిగి తెలుసుకోవచ్చున్నారు.నేరుగా ఫోన్లో మాట్లాడి ఆరోగ్య సమస్యలపై నివృత్తి చేసుకోవచ్చున్నారు.ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా వైద్యపరంగా పలు సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి వ్యక్తి ఎప్పటికప్పుడు తన ఆరోగ్య స్థితిని తెలుసుకునేలా సరికొత్త వైద్య విధానం అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ పేరిట నర్సుల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్ ల వరకు ఎల్లవేళలా వైద్య సదుపాయం,వైద్య సాయం అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు ద్వారా సర్కారీ వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చినట్లు అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల నిమిత్తం వాహనాలను కొనుగోలు చేసిందన్నారు.ప్రస్తుతం ఉన్న అంబులెన్స్‌లకు, ఇవి అధనంగా సేవలు అందించనున్నాయన్నారు. టెలీ మెడిసిన్ సౌకర్యం ద్వారా 14 రకాల వ్యాధి నిర్ధారక కిట్లు తో పాటు,67 రకాల వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో లభిస్తాయన్నారు.ఈ మొబైల్ యూనిట్లో స్పెషలిస్ట్ వైద్యులతో కూడిన వైద్య బృందం గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. బీపీ,షుగర్,జ్వరం, డయేరియా తో పాటు ఇతర రోగాలు, వ్యాధులు కూడా మొబైల్ యూనిట్ వైద్య సేవల ద్వారా నయ%శీ% చేసేలా వీరు పని చేయనున్నారని తెలిపారు.ఇదే సమయంలో ప్రతి పి హెచ్ సి,సి హెచ్ సి, వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియామకానికి జగన్ సర్కార్ చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి మీనాక్షి మరియు మెడికల్ సిబ్బంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.